# కార్తీకమాసంలో తిధుల యొక్కవిశిష్టత ఉపయోగాలు



**ప్రజా దీవెన, కోదాడ :** దీపావళి మరుసటిరోజు నుంచి మొదలయ్యే కార్తీక మాసం కానీ ఈసారి మనకు ఒకరోజు లేటుగా మొదలైంది సోమవారం దీపావళి బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం మైనది. అన్ని మాసాల్లో కెల్లా విశిష్టమైనదని మొట్టమొదట వశిష్ట మహర్షి జనక మహారాజుకు చెప్పాదని పురాణోక్తి.

న కార్తీక సమో మాసో
న శాస్త్రం నిగమాత్పరమ్ !!
నారోగ్య సమముత్సాహం న దేవః
కేశవాత్పరఃఎఎ అంటే కార్తీక మాసంలోని ప్రతీ రోజు పుణ్యప్రదమే. ఒక్కో రోజుకు ఒక్కో రకమైన విశిష్టత ఉంది.

ఈ మాసంలో ఏ తిథిలో ఏమి చేయాలో తెలుసుకుందాం.

కార్తీక శుద్ధ పాడ్యమి :
తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి, గుడికి వెళ్లాలి. కార్తీక వ్రతాన్ని నిర్విఘ్నంగా చేసేట్టుగా అనుగ్రహించమని ప్రార్థించి, సంకల్పం చెప్పుకొని, ఆకాశదీపాన్ని సందర్శించుకోవాలి.
విదియ :సోదరి ఇంట ఆమె చేతి భోజనం చేసి, కానుకలు ఇచ్చి రావాలి. ఇలాంటివారికి యమగండం తప్పుతుందంటారు.
తదియ :అమ్మవారికి కుంకుమ పూజ చేయాలి.
చవితి : నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించాలి. పుట్టలో పాలు పోయాలి.
పంచమి : దీన్ని జ్ఞాన పంచమి అంటారు. ఈ రోజున సుబ్రహ్మణ్యేశ్వరుని పూజిస్తే జ్ఞానవృద్ధి కలుగుతుంది.
షష్ఠి : ఈరోజున బ్రహ్మచారికి ఎర్ర గడుల కండువాను దానం చేస్తే సంతానప్రాప్తి కలుగుతుంది.
సప్తమి : ఎర్రని వస్త్రంలో గోధుమలు పోసి దానం ఇస్తే ఆయుఃవృద్ధి ప్రాప్తిస్తుంది.
అష్టమి : ఈరోజున చేసే గోపూజ మంచి ఫలితాలను ఇస్తుంది. దీన్ని గోపాష్టమి అని కూడా అంటారు.
నవమి : నేటి నుంచి మూడు రోజుల పాటు విష్ణు త్రిరాత్ర వ్రతాన్ని ఆచరించాలి.
దశమి : నేడు రాత్రిపూట విష్ణుపూజ చేయాలి.
ఏకాదశి :
దీన్నే బోధనైకాదశి అంటారు. ఈరోజున విష్ణుపూజ చేస్తే సద్గతులు కలుగుతాయి.
ద్వాదశి : ఈరోజు క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. సాయంకాలం ఉసిరి, తులసి మొక్కల వద్ద విష్ణుపూజ చేసి, దీపాలను వెలిగించాలి. దీంతో సర్వపాపహరణం అవుతుంది.
త్రయోదశి : సాలగ్రామ దానం చేస్తే కష్టాలు దూరమవుతాయి.
చతుర్దశి : పాషాణ చతుర్దశి వ్రతం చేసుకుంటే మంచిది.
కార్తీక పూర్ణిమ : కార్తీక మాసంలోకెల్లా అతి పవిత్రమైన రోజు. ఈరోజున నదీస్నానం చేసి, శివాలయం వద్ద జ్వాలాతోరణ దర్శనం చేసుకోవాలి. ఈరోజున సత్యనారాయణ వ్రతం చేస్తే సర్వపాపాలూ తొలగిపోతాయి.
కార్తీక బహుళ పాడ్యమి :
ఆకుకూర దానం చేస్తే మంచిది.
విదియ : వనభోజనాలు చేయడానికి అనువైన రోజు.
తదియ : పండితులు, గురువులకు తులసిమాలను సమర్పిస్తే తెలివితేటలు పెరుగుతాయి.
చవితి : రోజంతా ఉపవాసం చేసి, సాయంకాలం గరికతో గణపతిని పూజించాలి. ఆ గరికను దిండు కింద పెట్టుకుని పడుకుంటే పీడకలలు పోతాయి.
పంచమి : చీమలకు నూకలు చల్లడం, శునకాలకు అన్నం పెట్టడం మంచిది.
షష్ఠి : గ్రామదేవతలకు పూజ చేయాలి.
సప్తమి : జిల్లేడు పూల దండను శివునికి సమర్పించాలి.
అష్టమి : కాలభైరవాష్టకం చదివి, గారెల దండను భైరవుడికి (శునకం) సమర్పిస్తే ధనప్రాప్తి కలుగుతుంది.
నవమి : వెండి లేదా రాగి కలశంలో నీరు పోసి, పండితునికి దానమిస్తే పితృదేవతలు సంతోషిస్తారు.
దశమి : అన్నదానం చేస్తే విష్ణువు సంతోషించి, కోరికలు తీరుతాయి.
ఏకాదశి : విష్ణు ఆలయంలో దీపారాధన, పురాణ శ్రవణం, పఠనం, జాగరణ చేస్తే మంచి ఫలితాలుంటాయి.
ద్వాదశి : అన్నదానం లేదా స్వయంపాకం సమర్పిస్తే శుభం.
త్రయోదశి : ఈరోజున నవగ్రహారాధన చేస్తే గ్రహదోషాలు తొలగిపోతాయి.
చతుర్దశి :ఈరోజున మాస శివరాత్రి. కాబట్టి శివారాధన, అభిషేకం చేస్తే అపమృత్యు దోషాలు, గ్రహబాధలు తొలగుతాయి.
అమావాస్య మాసం అంతా భక్తులు భక్తిశ్రద్ధలతో శివపార్వతి పూజించినట్లయితే సకల దేవతలు దీవిస్తారు

# ‘కార్తీక’ పూజలకు నర్సన్న సన్నిధి రెడీ

**ఈ నెల 22 నుండి నవంబర్ 20 వరకు కార్తీక పూజలు**

**యాదగిరిగుట్టలో రోజుకు 6, పాతగుట్టలో 4 బ్యాచుల్లో వ్రతాల నిర్వహణ**

**వ్రతాల కోసం వ్రత మండపాలు, దీపారాధన కోసం కార్తీక దీపారాధన మండపాలు రెడీ**




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: శివకేశవులకు నిలయమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ‘కార్తీక’ మాస పూజలకు సిద్ధమైంది. ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో నిర్వహించే సత్యనారాయణస్వామి వ్రతాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు సిద్ధం చేశారు. భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి వ్రత మండపాలు, కార్తీక దీపారాధన మండపాలు రెడీ అయ్యాయి. బుధవారం నుండి నవంబర్ 20 వరకు కార్తీకమాసం పూజలు కొనసాగనున్నాయి. కార్తీక మాసంలో యాదగిరి క్షేత్రంలో సత్యనారాయణ–స్వామి వ్రతాలు నిర్వహించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ నేపథ్యంలో.. అందుకనుగుణంగా ఆలయ ఆఫీసర్లు వ్రతాల నిర్వహణ బ్యాచ్ ల సంఖ్యను పెంచారు. ఈ నెల 22 నుండి నవంబర్ 20 వరకు ప్రతి రోజు 6 బ్యాచులలో వ్రతాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం కొండ కింద సత్యనారాయణస్వామి వ్రత మండపాలను సిద్ధం చేశారు. రెండు హాళ్లు ఉన్న వ్రత మండపంలో.. ఒక్కో హాల్ లో ఒకే సమయంలో దాదాపుగా 2 వేల మంది జంటలు వ్రత పూజలు జరుపుకునేలా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు.. ప్రతి రెండు గంటలకు ఒక బ్యాచ్ చొప్పున మొత్తం 6 బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. అలాగే పాతగుట్టలో రోజుకు 4 బ్యాచుల్లో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు.. ప్రతి రెండు గంటలకు ఒక బ్యాచ్ చొప్పున మొత్తం 4 బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించడానికి ఏర్పాటు చేశారు.

**‘కార్తీక దీపారాధన’కు మండపాలు సిద్ధం**

కార్తీకమాసంలో భక్తులు వ్రత పూజలతో పాటు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం నారసింహుడు కొలువై ఉన్న యాదగిరిగుట్టపై ప్రత్యేక ‘కార్తీక దీపారాధన’ మండపాలను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం, విష్ణు పుష్కరిణి.. కొండ కింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి వద్ద కార్తీక దీపారాధన మండపాలను ఏర్పాటు చేశారు. దీపారాధనకు అవసరమయ్యే అన్ని వస్తువులను(నెయ్యి, ఒత్తులు, ప్రమిదలు, హారతికర్పూరం) దీపారాధన మండపాల్లో అందుబాటులో ఉంచారు. దేవస్థానం నిర్ణయించిన ధరకు కార్తీక దీపాలు విక్రయించి, దీపారాధన మండపాల్లో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకునేలా సదుపాయం కల్పించారు.

**యాదగిరిగుట్టలో వ్రతాల టైమింగ్స్**

1వ బ్యాచ్.. ఉదయం 7 నుండి 8 వరకు.
2వ బ్యాచ్.. ఉదయం 9 నుండి 10 వరకు.
3వ బ్యాచ్.. ఉదయం 11 నుండి 12 వరకు.
4వ బ్యాచ్.. మధ్యాహ్నం 1 నుండి 2 వరకు.
5వ బ్యాచ్.. మధ్యాహ్నం 3 నుండి 4 వరకు.
6వ బ్యాచ్.. సాయంత్రం 5 నుండి 6 వరకు.

**పాతగుట్టలో నిర్వహించే వ్రతాల టైమింగ్స్**

1వ బ్యాచ్.. ఉదయం 9 నుండి 10 గంటల వరకు.
2వ బ్యాచ్.. మధ్యాహ్నం 11 నుండి 12 గంటల వరకు.
3వ బ్యాచ్.. మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు.
4వ బ్యాచ్.. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు.

# మునుగోడులో మద్యం ముసలం

**పాలసీల్లో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవన్న ప్రభుత్వం**

**ఆందోళన వద్దంటూ షాపులకు ద రఖాస్తు చేసుకోవాలన్న ప్రభుత్వం**




ప్రజా దీవెన, హైదరాబాద్: మద్యం విక్రయాలపై మునుగోడు నియో జ కవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి పెట్టిన షరతులపై ప్రభుత్వం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తున్నది. ఎవరి ఇష్టం ఉన్నట్లు వారు సొంతం గా రూల్స్ పెడితే కుదరదని,రాష్ట్రం మొత్తం ఒకే పాలసీ ఉంటుందని క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. తన నియోజకవర్గంలో లిక్కర్ షాపులు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే విక్రయించాలని, పర్మిట్స్ రూము అనుమతి లేదని రాజగోపాల్ రెడ్డి ఇటీవల కండిషన్లు పెట్టారు. దీంతో కొందరు వ్యాపా రులుస్థానికంగా ఉన్న మద్యం షా పులకు టెండర్లు వేసేందుకు వెను కంజ వేశారు. విషయం గ్రహించిన ఎక్సైజ్ అధికారులు మునుగో డు లో నెలకొన్న పరిస్థితులపై ప్రభు త్వంలోని కీలక నేతలకు సమాచా రం ఇచ్చా రు. సదరు వ్యాపారుల

అభ్యంతరాలను పూర్తిగా విన్న నేత లు ‘స్టేట్ మొత్తం ఒకటే రూల్స్ ఉం టాయ్. ఇష్టం ఉన్నట్లు సొంత పాల సీలు పెడితే నడవవ్. అనవసరంగా భయపడొద్దు. షాపులకు దరఖాస్తు చేసుకోండి. డ్రా లో వచ్చిన వ్యక్తుల కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూ స్తామ%శీ%టూ వారికి భరోసా ఇచ్చి న ట్లు సమాచారం. మంత్రి పదవి రాలే దనే అక్కసుతో ఎమ్మెల్యే రాజగోపా ల్ రెడ్డి ప్రభు త్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ చే స్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తున్నా యి. లిక్కర్ విక్రయాలపై ఆయన రూల్స్ పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని, వ్యాపా రు ల్లో అయోమయం నెలకొందని రి పోర్టులో వివరించినట్లు తెలిసింది. అలాగే ఆయన కొంత కాలంగా చే స్తోన్న కామెంట్స్ ప్రభుత్వాన్ని ఇరు కున పెట్టేలా ఉన్నట్లు విమర్శలు న్నాయి. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కామెంట్స్ ను పలువురు వ్యాపారులు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృ ష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన మంత్రి స్టేట్ మొ త్తం ఒకటే మద్యం పాలసీ ఉంటుం ది. నియోజకవర్గానికి ఒక్కో తీరుగా ఉండదు. ఒక్కో లీడర్కు ఒక్కో ఆ లోచన ఉండొచ్చు. కానీ చట్టం అం దుకు ఒప్పుకోదు. ఇష్టం ఉన్నా లేకు న్నా అందరూ ఫాలో కావాల్సిం దేన న్న అభిప్రాయాలు వ్యక్తమవు తు న్నాయి.

# కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే వివేకానంద గౌడ్



హైదరాబాదు, రోమింగ్ న్యూస్: తన పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారిని ఎర్రవెల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న, అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె పి వివేకానంద గౌడ్. ఈ సందర్భంగా కేసీఆర్ గారు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిత్రంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఉన్నారు.

# కంకణాలగూడెం భరత్ చంద్రకు... యాదాద్రి జిల్లా కలెక్టర్ చేయూత!!



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామంలో కలెక్టర్ దత్తత విద్యార్థి అయిన భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లి పరామర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు... హలో భరత్ చంద్రా చారి ఎలా ఉన్నావ్ , నీ ఆరోగ్యం ఎలా ఉందని,టైం సరిగ్గా తింటున్నావా అని అడిగారు, మీ అమ్మ, చెల్లి ఆరోగ్యం ఎలా ఉంది అని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. నీకు నచ్చిన కాలేజ్,నీకు నచ్చిన సబ్జెక్ట్ లో జాయిన్ చేశా బాగా చదువుతున్నావా అని కలెక్టర్ అడగడం జరిగింది. మీ కుటుంబానికి అన్ని విధాలుగా నేను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, నీకు ఏ సహాయం కావాలి అన్న నాకు ఫోన్ చేయ్ అని చెప్పారు. నువ్వు చేయాల్సింది ఒకటే బాగా చదివి నువ్వు కోరుకున్న విధంగా ఎస్ ఐ కావాలి అని చెప్పారు. ఈ నెల రోజులకు కావాల్సిన ఇంటి సామగ్రి, ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు భరత్ చంద్ర కి కలెక్టర్ అందజేశారు.

# అంజన్నకు ఘనంగా ‘ఆకుపూజ’



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆలయ క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ‘ఆకుపూజ’ను ఆలయ అర్చకులు మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి పక్కన ఉన్న హనుమాన్ టెంపుల్ లో స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట హనుమంతుడి మూలవిరాట్ ను పవిత్ర జలంతో శుద్ధి చేసి మన్యసూక్త పారాయణాలతో అభిషేకం చేశారు. సింధూరంతో పాటు పలు రకాల సుగంధ ద్రవ్యాలు, పూల మాలలతో ఆంజనేయస్వామిని అందంగా అలంకరించి ఆకుపూజ నిర్వహించారు. ప్రత్యేకంగా తెప్పించిన తమలపాకులతో స్వామివారికి ‘నాగవల్లి దళార్చన’ జరిపారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు.

# గుట్టలో పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ

**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఏసీపీ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పోలీసుల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివి అన్నారు..ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన గుండ్లపల్లి శ్రీరామ్ కు అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు కృష్ణ, శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ సత్యనారాయణ పాల్గొన్నారు.

